క్లుప్తంగా

ఆలయానికి ఫ్యాన్లు వితరణ


ఆలయానికి అందజేసిన ఫ్యాన్లు

సీలేరు: సీలేరు లో మారెమ్మ అమ్మ వారి ఆలయానికి సురేష్ అనే భక్తుడు రెండు ఫ్యాన్లు వితరణ చేపట్టారు. గతంలో ఆయన సీలేరు పోలీస్‌స్టేషన్ విధులు నిర్వహించి, ప్రస్తుతం భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయానికి ఆయన ఫ్యాన్‌లను శనివారం ఇచ్చారు.

పౌష్టకాహారంతో ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గంగవరం : బాలింతలు, గర్భిణులు పోషక విలువలున్న ఆకుకూరలు తీసుకోవాలని, రక్త హీనతకు గురికాకుండా ఎంతో దోహదపడతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి అన్నారు. మండలంలోని లక్కొండ గ్రామ సచివాలయం ఆవరణలో అంగన్‌వాడీ వర్కర్ పరదా రమణమ్మ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ఆవశ్యకతను వివరించారు. పౌష్టికాహారంతో ఆరోగ్యం కలుగుతుందన్నారు. హెల్త్ విజిటర్ దైవకృపామణి, సచివాలయ ఏఎన్ఎం శ్రీదేవి, పి.పి.పాలెం, చెలకవీధి అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లు లక్ష్మీదేవి, పార్వతి, ఆశా కార్యకర్తలు సత్యవతి, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సుల్లో శిక్షణపై ప్రచారం


ప్రచార కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు

గంగవరం : రంపచోడవరంలోని అంబుజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత యువత సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్. శ్రీనివాసరావు, ఎంపీడీవో వై.లక్ష్మణరావు అన్నారు. స్థానిక వారపుసంతలో అంబుజా ఫౌండేషన్ అందజేస్తున్న శిక్షణపై ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా టైలరింగ్, ఫ్రిజ్ , ఏసీ రిపేర్లు, కంప్యూటర్ తదితర ట్రేడుల్లో శిక్షణ అందజేస్తున్నట్టు సంస్థ సభ్యులు తెలిపారు. శిక్షణకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు 9494546366 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఆదికర్మయోగి అభియాన్‌పై అవగాహన ర్యాలీ


ర్యాలీలో గ్రామస్తులు, అధికారులు

రాజవొమ్మంగి: కింద్ర గ్రామంలో శనివారం ఆదికర్మ యోగి అభియాన్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఎంఈఓ సూరయ్యారెడ్డి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ఉప సర్పంచ్ సూర్యారావు, వార్డు సభ్యులు పార్వతి, రామాంజనేయులు, ఐసీడీఎస్, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

బోధన ఒకచోట... భోజనం మరోచోట

- శిథిలావస్థలో పాఠశాలల భవనాలు
- వంతాడపల్లిలో అటవీశాఖ సిబ్బంది
- రేకుల షెడ్డులో బోధన


అటవీ శాఖకు చెందిన ఈ రేకుల షెడ్డులోనే తరగతుల నిర్వహణ


శిథిలమైన పాఠశాల భవనం

గూడెంకొత్తవీధి: జెర్రెల పంచాయతీ వంతాడపల్లి మండల పరిషత్ పాఠశాలస్థితి దయనీయంగా మారింది.ఇక్కడ పాఠశాల భవనం ఏనాడో కూలిపోయింది. దీంతో అటవీ శాఖ సిబ్బంది కోసం నిర్మించిన రేకుల షెడ్డులో 20 మంది విద్యార్థులకు బోధన చేస్తున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు గ్రామం శివారుకు వెళ్లాల్సి వస్తుంది. పాఠశాలలో భోజనవసతి సదుపాయం లేకపోవడంతో గ్రామంలో పలు ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల్లో విద్యార్థులు భోజనాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. శిథిలావస్థ పాఠశాల భవనం ప్రమాదకరంగా మారిందని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో భవనం నిర్మాణం చేయాలని లేకుంటే ఆందోళన చేస్తామని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఈ సమస్యపై పాఠశాల హెచ్ఎం పోతురాజు బాలయ్య మాట్లాడుతూ పాఠశాల నూతన భవనం కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల మరకు పనులు ప్రారంభిస్తామన్నారు.

> **ఆందోళన చేస్తాం**
>
> గ్రామంలో పాఠశాల భవనం శిథిలదశకు చేరింది. గత్యంతరం లేక విద్యార్థులను సమీపంలోని అటవీశాఖ సిబ్బంది కోసం నిర్మించిన రేకుల షెడ్డులో తరగతులు జరుగుతున్నాయి. వర్షం పడితే గదిలో నీరు చేరుతుండడంతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు భవనం నిర్మించకుంటే గ్రామస్తులంతా కలిసి రోడ్డెక్కుతాం. వెంటనే భవనం మంజూరు చేయాలి. విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదు
>
> – చిన్నబాయి, వంతాడపల్లి

విద్యార్థులకు తప్పని తిప్పలు


గ్రామంలోని ఓ ఇంటి వరండాలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు

సీలేరు: సీలేరు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కాలేజీలో భోజన వసతి సదుపాయం కరువైంది. ఈ కళాశాలలో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులకు చెందిన 97 మంది విద్యార్థులున్నారు. వీరిలో 34 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ బాలుడు హాస్టల్లో ఉండి చదువుకొని భోజనం సదుపాయం కల్పించారు. జూనియర్ కళాశాల సీలేరులో ఒకటవ క్రాస్ రోడ్డు వద్ద ఉంది. వీళ్లు ప్రతిరోజు భోజనానికి హాస్టల్ నుంచి బాలికల ఆశ్రమ పాఠశాల పక్కన ఉన్న భవనం వద్దకు వెళ్లి భోజనం చేసి వస్తుంటారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు, స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల పర్యటనను విజయవంతం చేయండి

వరద ప్రభావిత ప్రాంతాల్లో 8న పర్యటన


సమావేశంలో మాట్లాడుతున్నా పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు

వి.ఆర్.పురం: మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్సీ అనంతబాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మీ ఈనెల 8న పర్యటిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు తెలిపారు. మండలంలోని రేఖపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ సమావేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాబు అధ్యక్షతన శనివారం జరిగింది ఈ సమావేశంలో సత్తిబాబు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు వి.ఆర్.పురం మండలంలో భారీ నష్టం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించేందుకు ఎమ్మెల్సీ అనంతబాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ పర్యటిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా చింతరేవుపల్లి, పెద్దమట్టపల్లి, రేఖపల్లి, రాజుపేట, వి.ఆర్.పురం, ఒడ్డుగూడెం తదితర గ్రామల్లో వారు పర్యటించి, వరద బాధితులను పరామర్శించి, సమస్యలను తెలుసుకుంటారన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగులు, జిల్లా ఆర్టీఐ విభాగ అధ్యక్షులు బోడ్డు సత్యనారాయణ, గ్రీవెన్స్ అధ్యక్షుడు ముత్యాల మురళీ, మోడెం నరేష్, చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు, గుటాల ముత్యాలరావు, గుటాల నవీన్, మాచర్ల సురేంద్ర, నూనె రవీంద్ర, చీమల రంజిత్, వరక రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

9న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల పర్యటన

కూనవరం: మండలంలోని శబరి, గోదావరి వరద ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు ఈనెల 9న పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటలకు శబరి కొత్తగూడెం, 3.00 గంటలకు భీమవరం సెంటర్, సాయంత్రం 4.00 గొమ్ముగూడెం, 5.00 గంటలకు నర్సింగపేట, 6.00 గంటలకు కాచవరం గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను నేరుగా కలిసి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసు కుంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు తప్పనిసరిగా పాల్గొవాలని కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనాలు


చింతూరులో గణనాథుడి విగ్రహ ఊరేగింపు


కొండ్రాజుపేటలో వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న భక్తులు


కూనవరంలో గణనాథుడి ఊరేగింపు

సీలేరు/కొయ్యూరు/చింతపల్లి/చింతూరు/ఎటపాక/వై.రామవరం/కూనవరం: జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనాల కార్యక్రమం ఎంతో కోలాహలం నడుమ ఘనంగా జరిగింది. ఊరువాడ వెలసిన వినాయక విగ్రహాలు తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాథుడు శనివారం సాయంత్రం నుంచి పురవీధుల్లో ఊరేగించి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు. ఆదివారం చంద్రగ్రహణం కావడంతో, అన్ని ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఊరేగింపులో చిన్నారులు, యువత డ్యాన్స్‌లతో సందడి చేశారు. సమీపంలోని గెడ్డలు, కాలువల్లో విగ్రహాలనునిమజ్జనం చేశారు. గ్రామాల్లో లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఎటపాక మండలంలోని గొరిదేవిపేట బీసీ కాలనీలో వసంతాల వీరభద్రం జ్ఞాపకార్థం వారి కుమారుడు బాబు యువత, చిన్నారులకు టీషర్టులు, కండువాలు వితరణగా అందజేశారు. కూనవరం మండలం కొండ్రాజుపేటలో లడ్డూను వేలంపాట నిర్వహించగా రూ. 34వేలకు భక్తులు సోడె పాపారావు, కృష్ణవేణి దంపతులు దక్కించుకున్నారు. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.


గొరిదేవిపేటలో వినాయక ఊరేగింపులో స్థానికుల సందడి


వినాయక నిమజ్జనంలో యువత సందడి


కోయ్యూరులో వినాయక విగ్రహాల ఊరేగింపు


వై.రామవరంలో వినాయక ఊరేగింపులో స్థానికులు


ఊరేగింపులో యువత సందడి


సీలేరులో వినాయక నిమజ్జనం


చింతపల్లిలో వినాయక ఊరేగింపు


కోలాటం చేస్తున్న కళాకారులు

సీజనల్ వ్యాధులపై అవగాహన


సీహెచ్‌సీలో రోగులకు అవగాహన కల్పిస్తున్న ఆస్పత్రి కౌన్సిలర్ వాసు

అడ్డతీగల: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అడ్డతీగల సీహెచ్‌సీ కౌన్సిలర్ నారే వాసు అన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ఇన్‌పేషెంట్‌లకు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన శనివారం అవగాహన కల్పించారు. జలుబు, మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ వంటి వాటి సంక్రమణ నిరోధానికి రక్త పరీక్షలు అనంతరం మందులు తీసుకోవడం మంచిదన్నారు. వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నదేవి మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని, ఆకు కూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ప్రొటీన్స్ శరీరానికి చేరి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకుని క్రమపద్ధతిలో మందులు వాడుకోవాలని సూచించారు.ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

వసతి గృహాల్లో దోమల నివారణ మందు పిచికారీ


పెదబయలులో దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న వైద్యాధికారి సత్యశ్రీ


విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలందిస్తున్న వైద్యాధికారి సత్యశ్రీ

పెదబయలు: మండలంలో అన్ని పాఠశాల వసతి గృహాల్లో ఏసీఎం 5శాతం పోకల్ స్ప్రే చేస్తున్నట్టు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యశ్రీ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల–1 వసతి గృహంలో శనివారం దోమల నివారణ మందు పిచికారీ చేపట్టారు. వసతి గృహంలో విద్యార్థుల లగేజీలను పూర్తిగా బయటకు తీయించి మందు పిచికారీ చేసినట్టు ఆయన చెప్పారు. పాఠశాల హెచ్ఎం, వార్డెన్‌కు సమాచారం అందించి వసతి గృహాల్లో పిచికారీ చేయడం జరుగుతుందన్నారు. పెదబయలు మండలంలో ఉన్న అన్ని పాఠశాలల వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ చేయిస్తున్నట్టు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతీ రోజు ఉతికిన దుస్తులు వేసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని సూచించారు. విద్యార్థినీలు మరింతా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపిహెచ్ఈవో బింగురాజు, మలేరియ సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు, హెచ్ఎం నారాయణ, హెచ్‌డబ్ల్యువో గంగాభవాని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ


వరద బాధితులకు నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

కూనవరం: వరద బాధితులు నిత్యావసర వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరి కృష్ణార్జున రావు అన్నారు. మండల కేంద్రం లోని గిన్నెలబజారులో గోదావరి వరద ముంపునకు గురైన కుటుంబాలకు శనివారం కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరగాయలు, పప్పులు, నూనెప్యాకెట్లు, తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కృష్ణార్జున ఫౌండేషన్ ఎప్పుడూ ముందు ఉంటుందని బాధితులు కొనియాడారు. ఎస్.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ


హుకుంపేటలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

హుకుంపేట/డుంబ్రిగుడ/పెదబయలు/చింతపల్లి/జి.మాడుగుల: జిల్లా వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేశారు. హుకుంపేటలో జరిగిన కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడతూ ఈ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ వల్ల లబ్ధిదారుని కుటుంబ వివరాలు, రేషన్ వివరాలను తెలుసుకోవచ్చున్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, తహసీల్దార్ బి.శ్రీనివాసరావు, డీటీ మోహనరావు, ఏవో సన్యాసిరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్, నాయకులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డుంబ్రిగుడలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ త్రివేణి, సర్పంచ్ వి.వెంకటరావు, హెచ్‌డీటీ చంద్రశేఖర్, వీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు. పెదబయలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ త్రినాథరావు, వైస్ ఎంపీపీ సోనే, డీటి రంగారావు, వెంకటరమణ, ఆర్ఐ పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు. చింతపల్లిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, సర్పంచ్ పుష్పలత , ఎంపీటీసీ–2 జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగులలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కిముడు రాంబాబు, వీఆర్వో సింహాచలం, వీఆర్ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ


జెడ్పీటీసీ బాలయ్యను పరామర్శిస్తున్న జి.మాడుగుల జెడ్పీటీసీ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: విశాఖలో చికిత్స పొందుతున్న చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యను శనివారం జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి పరామర్శించారు. బాలయ్యకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్యం గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గంగరాజు తదితరులున్నారు.

సీఐటీయూ సభలను విజయవంతం చేయాలి

ఎటపాక: విశాఖలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు. ఎటపాకలో జరిగిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కార్మికులపై వస్తున్న నిర్బంధాలు కేంద్ర, రాష్ట్ర వ్యతిరేక విధానాలపై సమర శంఖారావం పూరించేందుకు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వరకు విశాఖలో మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రాజెక్టు మహాసభ కమిటీ 25 మందిని ఎన్నుకున్నారు. నాయకులు ఐవి, బాలకృష్ణ, సుశీల, సూర్యకుమారి, విజయకుమారి, మనీశ్వరి తదితరులున్నారు.